# తాజ్‌మహల్‌లో ఒక రాత్రి

రచన:
శ్రీ కె. వి. రమణ.

[ఒకనాడు మా లెక్చరర్ గారు 'తాజ్‌మహల్' గురించి వ్యాసం వ్రాయమన్నారు. ఆమాట వినగానే మాకు చాల యిబ్బంది అయింది. ఎందుచేతనంటే మేము యింతవరకూ పెద్ద పెద్ద విషయాల మీదే (ఎన్ని అంగుళాలు పెద్దదో చెప్పలేను) వ్యాసాలు వ్రాశాం. ఇంత చిన్న విషయం మీద వ్యాసం ఎలా వ్రాయటమో మాకు బోధ పడలేదు. ఇక చదవండి !]

మా కష్టాన్ని అర్థం చేసుకుని 'టేబుల్', 'కాకి' గురించి ఎలా వ్యాసం వ్రాయొచ్చునో వర్ణించి చెప్పారు. అది విన్న తరువాత తాజ్ మహల్ గురించి వ్రాయటం ఏమంత పెద్ద కష్టమనిపించలేదు. అవసరమైతే 'బామ్మ వొత్తుల పెట్టె' గురించి, అమ్మాయి 'వాల్జడ' గురించి వ్యాసం అతిసులువుగా వ్రాయొచ్చనిపించింది.

ఆ వుత్సాహ ఫలితంగానే యీ వ్యాసం వ్రాయటం (కథలాటి వ్యాసం, వ్యాసం లాంటి కథ) జరిగింది. ఈ వ్యాసం వ్రాసేముందు ఒక మారు తాజ్‌మహల్ చూస్తే బాగుంటుందనిపించింది. మా వార్డెన్ అనుమతి తీసుకుని వెళ్ళాను తర్వాత... ]

చిన్నప్పుడెప్పుడో దీనిపేరు విన్నాను - ఎవరో చక్రవర్తి (బాద్‌షా) కట్టించిన అందమైనకోట అని (దీనిలో నిజమెంతో, అబద్ధమెంతో మీకే తెలియాలి) కాని తర్వాత తాజాగా అందిన వార్త ఏమిటంటే (అప్పటికి తాజా అనుకోండి) - షాజహాను తన భార్య ముంతాజ్ గోరీమీద కట్టిన అందమైన గోరీయే 'తాజ్ మహల్' అని తెలిసింది. నిజంగా యీ వార్త వింటుంటే నాకు చాల ఆశ్చర్యం వేస్తుంది - ఇంత ప్రేమపూర్వకంగా తమ భార్యల గోరీలపైన భవనాలుకట్టే మహానుభావులు యీ కాలంలో ఎవరుంటారని ? (అంతవరకూ ఎందుకూ, మొదట్లో ఎంత బాగా ప్రేమించినా, మధ్యలో విడాకులిచ్చేసి ఎంత మంది భర్తలు పోవటం లేదు ?')

ప్రపంచంలో ఆశ్చర్యకరమైన వస్తువులు 'ఏడు' అని మనం వింటున్నాం. కాని నిజానికి మరొక్క ఆశ్చర్యకరమైన వస్తువు వుండి పోయిందనిపిస్తుంది. ఆ ఎనిమిదవదే మా నాన్నగారి పర్సు. ఇలా వర్ణించి చెప్పటానికి కూడా కారణం వుంది.

మా నాన్నగారు తమ స్నేహితులలో హోటలకు అప్పుడప్పుడు వెళ్తుండేవారు. టిఫిను తీసుకోటం అయిపోయిన తరువాత బిల్లు, చెల్లించటానికి మా నాన్నగారు తన పర్సు తీసేవారు. కాని ఆయన స్నేహితులే ఆయన కంటే ముందుగా డబ్బులిచ్చేసే వారు. నిజానికి మా నాన్నగారి పర్సులో డబ్బులుండేవి కావు. స్నేహితులతో వెళ్ళేటప్పుడల్లా పర్సులో డబ్బులుంచుకునే వారు కాదు. తాను ఎంతో ఉదార హృదయుడని అనిపించుకోవాలని మాత్రమే పర్సు తీసేవారు. (మీ అందరూ నాకు ఆత్మీయులు లాంటి వారు గనుక మీతో యీ రహస్యం ఉండబట్టలేక చెప్పేశాను. ఒక వేళ మా నాన్నగారు ఏ హోటలులో నైనా కనబడితే చెప్పేరు గనక...!!)

ఎన్నో రోజుల్నుండీ తాజ్‌మహల్ చూడాలనే ఆకాంక్షతో, కుతూహలంతో కొట్టుకు చస్తున్నాను. (అంతజిజ్ఞాస అన్నమాట). ఆంధ్రప్రదేశ్ గోంగూర పచ్చడి తినాలని ఎంత కుతూహలముంటుందో అంత ఉత్సుకత అన్నమాట. ఎన్నో రోజుల తర్వాత యీనాటి పూర్ణిమ రోజున తాజ్ మహల్‌ను చూసే సౌభాగ్యం లభించింది.

ముఖద్వారం దగ్గరకు చేరగానే గాడిదల నేపథ్య సంగీతం నాకు వినిపించింది (గాడిదల నేపథ్య సంగీతం వినాలంటే ఆగ్రా తప్పకుండా రావాల్సిందే) ఆ గాడిదలు చుట్టుప్రక్కల నాకు ఎక్కడా కనిపించలేదు, కేవలం వాటి రాగాలాపన మాత్రమే వినిపిస్తున్నది.

ఈ రాగాలాపన వినగానే నాకు మన పూర్వకాలపు వంది మాగధులు గుర్తొచ్చారు. రాజుగారు వొస్తున్నారంటే చాలు ఈ వంది మాగధులు పెద్ద పెద్ద పదజా

లాన్ని ప్రయోగించి వారిని పొగిడే వారు. కాని యీ కాలంలో వారు లేనే లేరు. ఉన్నా ఎక్కడో ఒక్కళ్ళో యిద్దరో వుంటారు. తాజ్ మహల్‌ను చూడ్డానికి వచ్చే వాళ్ళను, వంది మాగధులే యీ రూపంలో వుండి స్వాగత మిస్తున్నారేమో ననిపించింది.

ఈ ద్వారాన్ని దాటి లోనికి ప్రవేశించే సరికి నా ఎదురుగా కుడి ప్రక్కన వరుసలు వరుసలుగా కార్లు నిల్చుని వున్నాయి ('పడుకుని' వున్నాయి అని కూడ వీలును బట్టి చదువుకొన వచ్చును)

సరిగా రాత్రి. పది గంటలయింది. బాగాచలిగా వుంది. అయినా వచ్చే వాళ్ళు వస్తూనే వున్నారు, పోయే కాలం వచ్చిన వాళ్ళు పోతూనే వున్నారు (తాజ్ మహల్ చూడటం అయిన వాళ్ళు వెళ్తున్నారని నా భావం) ముంతాజ్ మహల్ సమాధిని చూడ్డానికి గనుక యింత మంది వస్తున్నారు. ఏ స్త్రీ సమాధినైనా చూడ్డానికి వెళ్ళనే వెళ్ళమంటే నిజానికి ఎంత మంది వెళ్తారు?

తర్వాత ముఖద్వారాన్ని దాటి లోనికి అడుగు పెట్టానో లేదో వెనక నుండి ఎవడో వచ్చి సంచిలో ఏముందని అడిగాడు. తినటానికి ఏదో ఫలహారం వుందని చెప్పాను. తినటానికి ఏ సామాను కూడ లోనికి పట్టుక వెళ్ళకూడదని, మళ్ళా తిరిగొచ్చే వరకూ అట్టేపెడ్తానని చెప్పి అతడు నా ఫలహారపు సంచిని తీసుకున్నాడు ('తీసుకున్నాడు' అనటం కంటే 'లాక్కున్నాడు' అని అనటమే మంచిదేమో!). నేను చాల నిరాశ చెందాను. ఎందుచేతనంటే తాజ్ మహల్ దగ్గిరిగా వెళ్ళి, కూర్చుని, ఫలహారం చేసిన తరువాత కాస్సేపు విశ్రాంతి తీసుకుందామనుకున్నాను. కాని...

నేను తిరిగొచ్చేసరికి నా సంచిలో వుండే ఫలహారం అలాగే వుంటుందా, లేక వాడేమన్నా 'స్వాహా' చేసేస్తాడేమోనన్న సందేహం కలిగింది.

అక్కడే మెట్లు మీద నిలబడి ఎదురుగా చూసేసరికి కొద్ది దూరంలో అందర్నీ ముగ్ధుల్ని చేసే తాజ్ మహల్ ప్రత్యక్షమయింది. (అంటే అంత వరకూ అది అక్కడ లేదని కాదు)

అప్పుడే తీసిన వెన్నను రాశిగా పోసినట్లుగా వుంది. పాలనురగను ప్రోగుచేసి అక్కడ పెట్టినట్లున్నది.

నా ఎదురుగా సన్నటి పొడవైన కాలువవుంది. నిర్మలమైన నీటిలో తాజ్ మహల్ తన రూపం చూసుకుని మురిసిపోతున్నది. ఈ కాలువ కిరుప్రక్కల ఫుట్‌పాత్స వున్నాయి.

ఫుట్ పాత్స్‌కి రెండు ప్రక్కల ఆకు పచ్చటి గడ్డి. గుబురుగా పెరిగిన వృక్ష సమూహాలు వున్నాయి. నూతన పుష్పాలు తమ పరిమళాన్ని మందపవనాల ద్వారా వచ్చే పోయే వాళ్ళకు పంచి పెడుతున్నాయి. యమునా నది పై నుండి పిల్ల తెమ్మెరలు వీస్తున్నాయి. నామనస్సు ఏవో వూహించనలవికాని మధురస్మృతుల మధ్య కొట్టుక పోతున్నది. (తర్వాత కొట్టుక పోయేదాన్ని వొడ్డుకు చేర్చాననుకోండి).

నేను తాజ్ మహల్ దగ్గరకు వెళ్ళాను. అక్కడి నౌకర్లు చెప్పిన మీదట నా జోళ్ళు విప్పి అక్కడ పెట్ట వలసి వచ్చింది. చెప్పులతో లోనికి వెళ్ళ కూడదు. ప్రాణం లేని ఆ తోలుకు అక్కడ విలువలేదు. మన తోలుకు మాత్రమే విలువ. (అంత విలువయిచ్చినందుకు మనం వాళ్ళకు ధన్యవాదాలు చెప్పుకోవాలి మరి)

మెట్లెక్కి మీదకు వెళ్ళాను. తాజ్ మహల్ చుట్టూ ఎత్తైన అరుగు వుంది. దానికి నాలుగు ప్రక్కలా కాపలా వాళ్ళలా నాలుగు ఎత్తైన పాలరాతి స్థంభాలువున్నాయి. ఇంక లోనికి వెళ్దామనుకుందే సరికి నా చెప్పులు గుర్తుకొచ్చాయి. నిన్ననే 12 రూపాయలు పెట్టి కొన్నాను. (మా స్నేహితుడి నాటకంలో వచ్చిన చెప్పైతే వదిలి పెట్టేద్దును). తిరిగి వెనక్కి వెళ్ళాను. చెప్పులు సురక్షితంగా వున్నాయి.

మెట్లు దిగి లోనికి వెళ్ళాను. ముంతాజ్ మహల్ అందమైన సమాధి ప్రక్కనే షాజహాను సమాధి కూడ వుంది. అగరొత్తులు తమ సువాసనల్ని నలు వంకలా వెదజల్లుతున్నాయి -(ఆగ్రా అమ్మాయిలు సెంటు సువాసల్ని వెదజల్లి నట్లు). ఎన్నో మనోహరమైన భావాలు నా మదిలో మెదులు తున్నాయి.

తాజ్ మహల్ ఏమిటని ఎవరన్నా అడిగినట్లతే ఏమని చెప్పగలను? అంతగా చెప్పటం తప్పనిసరి అయినట్టయితే రెండు పవిత్రహృదయాల శ్మశానం మాత్రమేఅది.

(తరువాయి 24వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

ముంతాజ్ మహల్ సమాధి ప్రక్కన షాజహాను సమాధి ఎందుకున్నదనే ప్రశ్న నాలో వుదయించింది. బహుశా ముంతాజ్ ఖ్యాతితోపాటు తానుగూడ ప్రసిద్ధి చెందాలనే వుద్దేశ్యం షాజహానులో కలిగి వుంటుందని నా నమ్మకం.

షాజహాను ఎంత గొప్ప చక్రవర్తి అయినప్పటికీ అతనిలో స్వార్థభావన వున్నది. తన భార్య గోరీ పై షాజహాను కాకపోతే యింకెవరు అందమైన భవనం కట్టించగలరు ? అందులో గొప్ప తనంలేదు.

ఆ రెండు సమాధులపైనా, చుట్టూ గోడలమీద రంగు రంగులలో డిజైన్లు అందంగా చెక్కబడి వున్నాయి. ఈ సమాధుల వద్ద ఒకనౌకరు వున్నాడు. అతడు ఆ సమాధుల గురించి 'వర్ణించి చెప్పిన తర్వాత నా దగ్గరకు వచ్చి చెయ్యిచాపాడు. ఎవర్నో సైగచేసి పిలుస్తున్నాడనుకున్నాను మొదట్లో, కాని తర్వాత అర్థం అయింది- ఏదైనా యిమ్మని అడుగుతున్నాడని, నేను జేబులో చెయ్యిపెట్టి చూసుకునే సరికి నాకే చాలా ఆశ్చర్యం వేసింది. ఎందుచేతనంటే నా పర్సు మాయమైపోయింది. నాకు చాల బాధ కలిగింది. కాని అప్పుడు ఆ పరిస్థితిలో ఏం చెయ్యను ? (మరోచోట నయినట్లయితే విచారంగా ఒక పాట పాడివుందును, సినిమా డైరెక్టరున్నట్లయితే పర్సు దొరికినట్లు చేసేవాడు.)

అక్కడినుండి పై భాగంలోనికి వచ్చాను. అక్కడ ముంతాజ్, షాజహాన్ సమాధుల నమూనాలు వున్నాయి. అక్కడి నుండి (లోపలి నుండి) పై గోపురము చాల ఎత్తుగా వుంది. ఏదైనా మాట్లాడినట్లయితే ప్రతిధ్వని అవుతుంది.

అక్కడి నుండి పైకి వచ్చేశాను. తాజ్ మహల్ వెనక భాగంలోనికి వెళ్ళాను. సరిగా దీని ప్రక్కనుండే యమునానది ప్రవహిస్తోంది.

చంద్రుడు తన చంద్రికల్ని నలువంకలా వెదజల్లుతున్నాడు. నక్షత్రాలు మిణుకు మిణుకు మని ప్రకాశిస్తున్నాయి. తాజ్ మహల్ ధవళ చంద్రికలలో బాగా మెరుస్తున్నది. తాజ్ మహల్ పై భాగంలో అక్కడక్కడ అద్దాలున్నాయి - మెరుస్తున్నాయి.

తాజ్ మహల్ కు యిటూ అటూ రెండు చిన్న చిన్న భవనాలున్నాయి

నాకు వ్యాసం వ్రాయటం సరిగ్గా రాదు. ఇక్కడకు వచ్చినప్పుడు నాతోపాటు లావుపాటి వ్యాసాల పుస్తకాలు మూడు తెచ్చాను (అవికూడ అమ్మాయి దగ్గర పుచ్చుకున్నవి.) వాటిని తెరిచి చూశాను—వ్యాసం వ్రాయటం గురించి ఏమన్నా వుందేమోనని. కాని దాని గురించి ఏమీ లేదు. పోనీ తాజ్ మహల్ గురించి ఏమన్నా వ్రాసుందేమోనని చూస్తే, అది కూడ లేదు. అయితే ఎందుకీ లావుపాటి పుస్తకాలు, సమయానికి పనికి రాకుండా పోయాయి. నాకు నిజానికి చాల కోపం వచ్చింది. ఇవి మొత్తం రెండు వీశెల వ్యాసాలు (తూకం వేసిచూస్తే అంతబరు వుంటాయి యీ పుస్తకాలు) వాటిని యమునానదిలో పారేశాను ఆకోపంలో.

యమునానది వొడ్డునే తాజ్ మహల్ ను షాజహాను ఎందుకు కట్టాడన్న ప్రశ్న వుదయిస్తుంది. వారిద్దరి పవిత్ర ఆత్మలు రాత్రి నీరవతలో యమునానది నీటిలో ప్రేమ నౌకలో విహారం చేస్తుంటాయను కుంటాను. ఈ వుద్దేశ్యంతోనే షాజహాను దీనిని యిక్కడ కట్టించి వుండొచ్చు.

చెట్ల ఆకులు కదలాడుతున్నాయి. ధవళ చంద్రికలు తాజ్ మహల్ పైపడి నలువంకలా చెల్లా చెదరౌతున్నాయి. తాజ్ మహల్ తన ప్రతిబింబాన్ని యమునానది నిర్మల జలంలో చూసుకుంటూ ప్రజల్ని ఆకర్షిస్తోంది.

చివరికి తాజ్ మహల్ ను చూడటంవలన మనకు కలిగే లాభమేమిటా అని పిస్తుంది. సాధారణ జనులైతే దీనిని చూడటం చేత సౌందర్యానుభూతి కలుగుతుందని, కొద్దిసేపు తమను తాము మరిచిపోయి మరోనూతన ప్రపంచంలో విహరించ వచ్చునని అంటారు.

కాని నేనైతే అలా చెప్పను. వొక విధంగా చూస్తే దీని నిర్మాణం ప్రజలకు వొక వుపదేశం యిస్తోంది. అదేమిటంటే భార్యను ఎంతగా ప్రేమించ గలిగితే అం

(తరువాయి 26వ పేజీలో)

లేదనీ ప్రాచీన గాధలో చెప్పబడింది. అతని వద్ద ఒక కొరడా కూడా వుండేదట. అతని ఆదేశంతో అది ఎవరినైనా దానంతటదే దెబ్బలు కొట్టేదట. జనోసిక్ భూస్వాములను దోచడం గురించీ, పేదలకు దాన ధర్మాలు చేయడం గురించీ చాల కథలున్నాయి. అతను పెద్దపెద్ద భవంతులలోకి, కాపలా దారులను చంపి, లేదా మోసగించి, ప్రవేశించే వాడట, మళ్ళీ అలాగే తప్పుకు పారి పోయే వాడట. ఈ కథనన్నిటిలోనూ జనోసిక్ ధైర్యసాహసాలు, వివేకమూ, సమయజ్ఞత, ఉదారిస్వభావమూ, పేదల పట్ల సానుభూతి సౌభ్రాతృత్వమూ ప్రశంసించబడ్డాయి.

జనోసిక్ మరణాన్ని గురించి కూడా ఒక కథ వుంది. అతనికి బాగా పరిచయస్తురాలైన ఒక ముసిలిది లంచంతిని అతనికి ద్రోహం చేసిందట. అతని బెల్టు కోసేయమని శత్రువులకు సలహా యిచ్చింది. భూస్వాములతని కొరడాను పన్నెండు ఇనప తలుపుల వెనక పెట్టి తాళాలు వేశారట.

జనోసిక్ ఉరికంబం మీదున్నప్పుడు కొరడాను ఆదేశించగా అది పన్నెండుతలుపూలూ భేధించుకుని వచ్చేసరికే అతనిని ఉరితీసిశారట. అది ఎవరికీ చిక్కకుండా కొండల మీదికి వెళ్ళి అక్కడ మరొక జనోసిక్ కోసమై వేచి వుందట.

ఈ కథలు బొమ్మలుగా చిత్రించబడ్డాయి. జానపద కళాకారులు వాటిని నృత్యాలలో, పాటలలో వ్యక్తం చేశారు. ఆధునికులను కూడా అవి ఉత్తేజ పరిచాయి, ఇటీవలన ఒక ఫిల్ముకూడా తీయబడింది.

(24వ పేజీ తరువాయి)

తగాప్రేమించు (రెండు కిలో గ్రాములయితే రెండు కిలో గ్రాములు, మూడయితే మూడు కిలో గ్రాములూను) చనిపోయిన తర్వాత దానిపై తాజ్‌మహల్ లాంటి అందమైన భవనం కట్టు.

అక్కడి నుండి తిరిగొచ్చేస్తున్నాను. సరిగ్గా కాలవ ప్రక్కనుండి (మంచి నీరేలెండి, తాజ్‌మహల్‌కు ఎదురుగా వున్నది) నడుస్తున్నాను నా వెనక నుండి సింధీ యువతి నన్ను రాసుకుంటూ వడివడిగా ముందుకు పోయింది. నేను పరధ్యాన్నంగా నడుస్తున్నానేమో నీటిలో పడిపోయాను. అసలే చలి. బట్టలన్నీ తడిసి పోయాయి. చలి గడగడ వణికిం చేస్తున్నది. నీటిలో పడ్డధ్వని విని నలుగురూ నాచుట్టూ మూగారు. నాకు నిజంగా చాల సిగ్గనిపించింది.

వ్యాసం వ్రాయటం ఎలా అని తెలుసు కోవటానికి మూడు పుస్తకాలు ఒక అమ్మాయి దగ్గర తెచ్చానని మొదటనే మీతో చెప్పానూ. ఆ అమ్మాయిని తప్పించుక తిరుగుతున్నాను యింతవరకూ. ఒక వేళ ఆ అమ్మాయి ఏలైబ్రరీ దగ్గరన్నా కనబడితే యీ సంగతి మాత్రం చెప్పకండి (మీరు చెప్పరని నాకు తెలుసనుకోండి.)

---

అయ్యర్: ఫలహారము సగము తినిపోవుచున్న కుర్రవానిని పట్టుకుని ఏయ్! డబ్బులు యియ్యకుండా పోతున్నావేం? అని అడిగాడు.

కుర్రవాడు: మా నాన్నగారు ఎంత తిని రమ్మన్నారో మరచిపొయ్యా! యింటికిపోయి కనుక్కొని వస్తా అని జవాబిచ్చాడు.

— వై. ధనంజయరావు, గుంటూరు.

Edited and Published by A. N. Raghavachar, No, 32, Krisnappa Naick Tank St, Madras-1
Printed by V. Kuppuswamy Chetty Bharathamatha Press, No 39 Anderson St, Madras-1